GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✱ HYDERABAD ✱ BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

# ఆగ్నేయా దేశాల అభివృద్ధిలో భారతీయ సంస్కృతి ప్రభావం

ఆగ్నేయాసియా దేశాల జాతి అభివృద్ధిలో, నాగరికత మార్పులో భారతీయ సంస్కృతి, వేద విజ్ఞానం, బౌద్ధం గణనీయమైన ప్రభావాన్ని చూపాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చి ఛైర్మన్, ప్రముఖ తత్వవేత్త ప్రొఫెసర్ ఎస్.ఆర్.భట్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ లో మంగళవారం తేది: 27-02-2018 న కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. ప్రాచీన కాలంలో భారతదేశం వేద విజ్ఞానంలో ప్రపంచానికి మార్గదర్శిగా ఉందని ముఖ్యంగా వాణిజ్య సంబంధాలను దేశ సంస్కృతి వారధిగా పనిచేసిందన్నారు. తిరిగి భారత ఆగ్నేయాసియా దేశాల మధ్య ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు.

కార్యక్రమానికి గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు అధ్యక్షత వహించగా ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు గౌరవ అతిధిగా హాజరయ్యారు.

మహాత్మాగాంధీ-భగవద్గీత ఎగ్జిబిషన్:

కార్యక్రమంలో భాగంగా హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధి-భగవద్గీత అనే అంశం పై దృశ్య, శ్రవణ ప్రపదర్శనను ఏర్పాటు చేశారు. మార్చి 2వ తేది వరకు ప్రదర్శన సందర్శకుల కోసం తెరచి ఉంచుతామని ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ తెలిపారు.

**తేది: 27-2-2018,** **ఎన్.వి.నరసింహం**
**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**